
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 5 ఆగస్టు 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు




హాస్టళ్లలోని సమస్యలను పరిష్కరించాలి



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి: జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నెల్లూరు నగర్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం ఎస్ఎఫ్ఐ హాజరతీకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి వి. నరేంద్ర మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. హాస్టల్లో సరైన భోజనం సదుపాయం ఉండట్లేదని, మెనూ ప్రకారం భోజనం పెట్టట్లేదని, అదేవిధంగా గతంలో హాస్టల్లో ఉండే విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు ఇచ్చే వారన్నారు. ఇప్పుడు వాటిని ఆపేశారని తెలిపారు. వెంటనే కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలి, వైద్య సదుపాయాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మెండ శ్రీహర్ష, జిల్లా సహాయ కార్యదర్శి బు్ర. బాలాజీ పాల్గొన్నారు.

మతఘర్షణలను ప్రేరేపిస్తున్న బిజెపి

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలో బిజెపి తిరిగి అధికారాన్ని చేజిక్కించుకోవాలన్న తపనతో ప్రజల మధ్య మత విద్వేషాలను సృష్టిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. 2019 ఎన్నికల ప్రచారంలో బిజెపి కేవలం గెలుపే ధ్యేయంగా పెట్టుకొని ప్రజలకు చేసిన వాగ్దానాలు చేసి, తీరా అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలకు చేసిన హామీలను విస్మరించడమే కాకుండా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి విధానాలకు మద్దతు తెలియజేస్తూ ప్రజలపై భారాలు మోపుతుంది. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం 'ప్రజా పోరు యాత్ర' కు పిలుపు నిచ్చింది. ఈ పిలుపులో భాగంగా శుక్రవారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26వ డివిజన్ డైవర్స్ కాలనీ బిట్-2 ప్రాంతం నుంచి మూడవ రోజు ప్రజా పోరు యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం



జెండా ఊపి యాత్రను ప్రారంభిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ప్రజా పోరు యాత్రను సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గర పడితే కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలన్న ఆలోచనతో క్రిస్టియన్లపై, మైనార్టీలపై దాడులను ప్రోత్సహించి హిందువుల ఓట్లతో అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. దీనిని వామపక్ష పార్టీలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా మహిళలపై దాడులు జరిగినా, హరిజన, గిరిజనులపై దాడులు జరిగినా, నిరుపేదలపై దాడులు జరిగినా ప్రభుత్వాన్ని ప్రశ్నించేది ఒక్క సిపిఎం మాత్రమే అన్నారు. రాష్ట్రంలో అనేక ఘటనలు జరిగినా జీవేఓలు చేస్తూ చోటు చేసుకుంటూ న్యాయం జరగడం లేదన్నారు. ఈ సమస్యలన్నింటిని ప్రజలకు వివరించి చైతన్య పరిచేందుకు, ప్రధాన సమస్యలను గుర్తించి ఎదుర్కొనేందుకు ఈ ప్రజా పోరు యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం విధానాల వల్ల విద్యుత్తు ఛార్జీలు పెరిగాయని, చెత్తపన్ను విధించిందని, ప్రతి నిత్యం ప్రజలు వినియోగించే టమోటాల ధరలు ఆకాశాన్నంటు తున్నాయన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గు ముఖం పట్టినా రాష్ట్రంలో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతం పెరిగిపోతున్నాయన్నారు. ఈ సమస్యలన్నింటిని ప్రభుత్వం పరిష్కరించి ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ ప్రజా పోరు యాత్ర ఉడ్ కాంప్లెక్స్, అయ్యప్పగుడి సెంటర్, జ్యోతినగర్ సెంటర్, త్యాగరాజనగర్ సెంటర్, పాత వేదాయపాళెం, గాంధీనగర్, వి.ఎం.ఆర్ నగర్, రామ చంద్రారెడ్డి నగర్, చాణిక్యపురి ప్రాంతం వరకు నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం చంద్రబాబు నగర్, శ్రామికనగర్, కొత్తూరు సెంటర్, రామకోటయ్యనగర్, తెలుగు గంగ కాలనీ రోడ్డు సెంటర్ ప్రాంతం వరకు ఈ పోరు యాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్, కొండా ప్రసాద్, ఎం.డి. అబ్దుల్ అజీజ్, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి సంపత్ కుమార్, బి.నాగేశ్వర్ రెడ్డి, సిపిఎం, సిఐటియు నాయకులు, పార్టీ సానుభూతిపరులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి

ప్రజాశక్తి-కందుకూరు: స్థానిక కోటారెడ్డి నగర్, శ్రీ చైతన్య హైస్కూల్లో శుక్రవారం "హరిత భారత్" కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు, కరెస్పాండెంట్ బి.సురేష్, అకడమిక్ డీన్ బ్రహ్మయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు హరిత భారత్ గురించి పలు అంశాలు వివరించారు. వృక్షసంపదను గురించి దాని ఆవశ్యకతను వివరించారు. అనంతరం స్కూలు ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.

కందుకూరులో టిడిపి నిరసన

ప్రజాశక్తి-కందుకూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా పుంగనూరు వద్ద తెలుగు దేశం పార్టీ కార్యకర్తలపై రాష్ట్ర దాడికి నిరసనగా శుక్రవారం కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. వైసిపి గుండాయిజం నశించాలి, జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ మొదట ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన మొదలుపెట్టారు. తర్వాత అక్కడ నుండి ప్రదర్శనగా బయలుదేరి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి రౌడీయిజం తారాస్థాయికి చేరిందని, ఆ పార్టీ నాయకులు వీధి రౌడీల్లాగా వీరంగం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ రాష్ట్ర నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, నరేంద్ర, గోచిపాతల మోషే, నాయకులు పొడపాటి మహేష్, ఇతర ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



నిరసన చేస్తున్న నాయకులు

ఉపాధ్యాయులకు వేతనాలు అందజేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్రంలో ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించి రెండు నెలలు దాటిన ఉపాధ్యాయులకుజీతాలు చెల్లించడంలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వివి శేషులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు జరిగి రెండు నెలలు పూర్తయిన వారికి జీతాలు చెల్లించకపోవడం విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. అధికారులు ఉపాధ్యాయులను పర్యవేక్షణ పేరుతో వేధించటం దుర్మార్గమని, దీని మీద చూపిస్తున్న శ్రద్ధ వారికి ఇచ్చే జీతాలు మీద శ్రద్ధ పెట్టకపోవడం దారుణమన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ మాట్లాడుతూ ఎం టి ఎస్ ఉపాధ్యాయులు ఉద్యోగం పొందినప్పటి నుండి నేటి వరకు మూడు నెలల జీతాలు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. బదిలీ ,ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుల పోస్టులు అలాగే బదిలీ ప్రక్రియ



నినాదాలు చేస్తున్న నాయకులు

ఫైనాన్స్ అప్రూవల్ లేకుండా చేయటం వెనక రాష్ట్ర విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం ఉందన్నారు. దీని వల్ల ఈ జిల్లాలో 3,000 మంది ఉపాధ్యాయులకు రెండు నెలల నుండి జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారు ప్రభుత్వం ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి వారికి వెంటనే జీతాలు చెల్లించుటకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఏ మురళీధర్ రావు, జిల్లా గౌరవ అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు ,జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వి. అచ్చయ్య, ఏ విజయ్ కుమారి, జిల్లా కార్యదర్శులు కె నాగిరెడ్డి సురేంద్రబాబు, ఎస్కె.ఖాజావలి,జి. దయాకర్ శ్రావణ్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్సు కె. తులసి రాంబాబు,వి. రమాదేవి , మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు , పలువురు యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసు శాఖలో క్రమశిక్షణ ముఖ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

పోలీసు శాఖలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని, అందులో భాగమే ప్రతి వారమూ సిబ్బందిచేత డ్రిల్ చేయించడమని ఎస్పి డాక్టర్కె.తిరుమలేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం పోలీసు సంక్షేమ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసు క్రీడా మైదానంలో సిబ్బంది కవాతును వీక్షించారు. అనంతరం రాష్ట్ర గౌరవ డిజిపి ఆదేశాల మేరకు ఎస్పి కార్యాలయంలో పోలీస్ సంక్షేమ దివాస్ ను నిర్వహించారు. 'మంచి'నీళ్లతో.. మీ ఆరోగ్యం మీ చేతుల్లో... మనకు సగం వ్యాధులు మంచినీళ్లు తాగడం వల్ల తగ్గిపోతాయని సూచన. దాహం వేసినప్పుడే కాకుండా తరచుగా నీరు తాగాలని సిబ్బందికి సూచించారు. శారీరకంగాను దఢత్వం కలిగి ఉండడానికి వ్యాయామము, యోగ ప్రతి రోజు నిర్వహించడం వలన పోలీస్ సిబ్బంది ఆరోగ్యపరంగా దఢంగా ఉండగలుగుతారన్నారు. సిబ్బంది ఆరోగ్య విషయాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యపరమైన సమస్యలు కనిపించిన వెంటనే జిల్లా పోలీస్ ఆరోగ్య కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి డిజర్వ్, కోఆపరేటివ్, భద్రత లోన్, పిల్లలకు స్కూల్ ఫీసులు, బదిలీలు, ఈఎల్ఎఫ్పి, ప్రొబేషన్ తదితర అర్జీలను స్వయంగా స్వీకరించి, నిశితంగా పరిశీలించి, అడ్మినిస్ట్రేటివ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్), (క్రైమ్స్),(ఏఆర్) , ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు, గ్రీన్ అంబాసిడర్స్, స్వచ్ఛభారత్ కార్మికులకు ప్రభుత్వం 14 నుంచి 18 నెలల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని, కనీస వేతనంగా రూ. 21 వేలు ప్రభుత్వం అందజేయాలని, టెండర్ ద్వారా కాకుండా నేరుగా పంచాయతీల ద్వారానే కార్మికులను రిక్రూట్ చేసుకోవాలని ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూని యన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కె. పెంచల నరసయ్య, జిల్లా అధ్యక్షులు గడ్డం నాగేశ్వరరావు మాట్లాడుతూ పంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు రూ.6 వేల నుంచి రూ.7 వేలు వేతనంగా అందజేస్తుందన్నారు. ఈ వేతనాన్ని సైతం పంచాయతీ కార్మికులకు, గ్రీన్ అంబాసిడర్స్కు,



నినాదాలు చేస్తున్న నాయకులు

స్వచ్ఛ భారత్ కార్మికులకు ప్రభుత్వం ఒకటిన్నర సంవత్సర కాలం నుంచి బకాయిలు పెట్టడంతో కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. పంచా యతీ కార్మికుల తమ కుటుంబ పోషణకు అధిక వడ్డీలకు రుణాలు చేయడం వల్ల అప్పుల ఊబిలో కొట్టుమిటాడుతున్నా రన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికులకు బకాయి జీతాలు వెంటనే చెల్లిం చాలని, టెండర్ల విధానాన్ని రద్దు చేసి నేరుగా పంచాయతీ కార్మికుల్ని రిక్రూట్ చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. అనంతరం (డిపిఒ) జిల్లా పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, డిపిఒకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు రమణయ్య, బుక్కయ్య, అలేఖ్య, బాబు, చిన్నమ్మ, సోమయ్య, ప్రభాకర్, మల్లికార్జున, మస్తాన్, చిన్నమాల్యాద్రి, సిహెచ్ సీనయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలని వినతి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి: గత ప్రభుత్వ హయాంలో ప్రస్తుత సిఎం జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర కమిటీ కార్యచరణలో భాగంగా జిల్లా కమిటీ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు ఆధ్వర్యంలో నగరంలోని పొగతోటలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్మికశాఖ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రస్తుత ముఖ్యమంత్రి వర్యులు ప్రజా సంకల్ప పాదయాత్ర సందర్భంలో మన ప్రభుత్వం ఏర్పడగానే విద్యుత్ ఉద్యోగులకు ఇపిఎఫ్ టు జిపిఎఫ్, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులేషన్ చేస్తా అని అసెంబ్లీ సాక్షిగా ఇచ్చినటువంటి హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం దష్టికి తీసుకువెళ్లి తద్వారా జిల్లాలో ఏపీ జెన్కో, ట్రాన్స్‌కో డిస్కంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయగలరని, జిల్లాలో కావిలి డివిజన్, నెల్లూరు రూరల్ డివిజన్ కొన్ని సబ్ స్టేషన్ లకు సంబంధించిన కార్మికులకు జూన్ జీతం ఇప్పటి వరకూ రానటువంటి కారణంచేత తమరు తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె జాకీర్ హుస్సేన్, జిల్లా కోశాధికారి పెంచల ప్రసాద్, నగర అధ్యక్ష కార్యదర్శులు హరినారాయణ, నాగయ్య, జిల్లా నాయకులు గిరిబాబు, సురేష్ బాబు, సతీష్, సిద్ధిక్, శ్రీనివాసులు ,రవి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుమన్, నగర కార్యదర్శి ఎస్కె ఆరిఫ్, జిల్లా నాయకులు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు




గ్రావెల్ రవాణాను నిలిపివేస్తున్న రైతులు

గ్రావెల్ రవాణాను అడ్డుకున్న రైతులు

ప్రజాశక్తి-లింగసముద్రం: కొత్త చెరువు నుంచి గ్రావెల్ తరలింపును పంచాయతీలోని కొందరు రైతులు అడ్డుకున్నారు. శుక్రవారం పొల్లాలోకి గ్రావెల్ తోలుకునేందుకు జెసిబి,ట్రాక్టర్లతో చెరువులోకి వచ్చి మట్టిని తరలించే ప్రయత్నం చేస్తుండగా రైతులు వచ్చి గ్రావెల్ తరలింపును నిలిపివేయాలని చెప్పారు. ఇక్కడ మట్టిని తరలించడానికి వీల్లేదని అడ్డుకోవడంతో గ్రావెల్ తోలించే వ్యక్తి వచ్చి తనకు అధికారుల నుంచి పర్మిషన్ ఉందన్నారు. ఆపడానికి మీరు ఎవరని అనడంతో వాదనలు జరిగాయి. గ్రావెల్ తరలింపు ఆపకపోతే జెసిబికి అడ్డుగా పడుకుం టామని హెచ్చరించారు .కందుకూరు ఇరిగేషన్ డిఇ ఇచ్చిన అనుమతుల్లో తిమ్మారెడ్డిపాలెం గ్రామానికి కె.చినబ్రహ్మయ్య అనే రైతు పొలానికి మెరకకు గ్రావెల్ తోలుకొనుటకు రెండు రోజులు అనుమతులు ఇచ్చారు. కట్టకు సమీపంలో పెట్టి పెద్ద పెద్ద గుంతలు తీసి మట్టిని తీసేందుకు ప్రయత్నం చేస్తున్నారని తెలుసుకున్న రైతులు పెన్నా రమణయ్య, కళ్లగుంట ప్రసాద్,పెన్నా శ్రీను, వేల్పుల రమేష్, నలగంగుల మాల్యాద్రి, మానం కొండలరావు, కళ్లగుంట శివయ్య గ్రావెల్ రవాణాను అడ్డుకొని నిలిపివేశారు. అధికారులకు పిర్యాద్ చేశారు. పొలాలకు అని అనుమతులు తీసుకొని లేఅవుట్‌లకు గ్రావెల్‌ను రవాణా చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేశారు..గ్రామస్తులు ఇంటి అవసరాలకు గ్రావెల్ తోలుకొనుటకు అనుమతులు ఇవ్వని అధికారులు ఇప్పుడు మాత్రం ప్లాట్‌లకు గ్రావెల్ తోలుకొనేందుకు అధికారులు ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం గురించి లింగసముద్రం ఎస్ఐ వెంకటేశ్వర్లుకు సమాచారం ఇవ్వడంతో వాళ్ల సిబ్బంది పంపించి విషయం తెలుసుకొని కొత్తచెరువులో ఉన్న జెసిబిని,ట్రాక్టర్లను పంపించి గ్రావెల్ రవాణాను నిలిపివేశారు. గ్రావెల్ తరలింపుతో చెరువుకు నీళ్లు వచ్చిన తూముకు అందడం లేదని.దీని వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని సంబదిత అధికారులు స్పందించి తగ్గిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

తెగుళ్ల నివారణకు సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని మాచవరం గ్రామంలో మండల వ్యవసాయాధికారి వి రాము వరి పంట నమోదు కార్యక్రమం గ్రామ వ్యవసాయ సహాయకులు చేసే విధానాన్ని శుక్రవారం పరిశీలించారు. రాము మాట్లాడుతూ గ్రామంలో షుమారు 150ఎకరాలు వరి పంట వేశారన్నారు. పంటకు ఇప్పుడిప్పుడే ఆకు ముడుత లేదా తెల్ల తెగులు ఉన్నందువలన వాటి నివారణకు లీటరు నీటికి క్లోరోపైరిఫాస్ 2.5 మి. లీ లేదా కర్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 2.0గ్రా లేదా 4జి గుళికలు 8కేజీలు ఎకరాకు వాడుకొని నివారించుకోవాలని తెలియజేశారు. పంట వేసిన ప్రతి రైతూ రైతు భరోసా కేంద్రాలలో మీ గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పంట నమోదు చేసుకోవాలని కోరారు. మోపాడు గ్రామంలో గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశానికి హజరై రైతులకు పిఎం కిసాన్ ఈకెవెసి గురించి, కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు ధవీకరణ పత్రాలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాచవరం , మోపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు సిహెచ్ఆర్ రెచల్ ,వై రమణయ్య, రైతులు పాల్గొన్నారు.



వరి నారుమళ్లను పరిశీలిస్తున్న దృశ్యం

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ


ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని కోవూరు సచివాలయం పరిధిలోని ఐదు అంగన్వాడీ కేంద్రంలోని గర్భిణులు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కింద మూడు కేజీలు బియ్యం, కేజీ కందిపప్పు ఐదువందల గ్రాములు ఆయిల్ అటుకులు, బెల్లం, రాగిపిండి, వేరుశనగచెక్కి, ఖర్జూరం, గుడ్లు, పాలు, సర్పంచ్ ఆవుల మాధవరావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాధవరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు ప్రభుత్వం నుంచి పోషక విలువలున్న ఆహార పదార్థాలను ఇవ్వడం జరిగింది. వీటిని తేలిక భావంతో చూడకుండా ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సదుపాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూపర్వైజర్ ప్రభావతి మాట్లాడుతూ గతంలో మిడ్డే మీల్స్ జరిగింది. ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా తల్లుల ఫొటో క్యాప్సర్ చేసి సరుకులు ఇంటి వద్దకే ఇవ్వడం జరుగుతుంది. తల్లిపాల వారోత్సవాలు భాగంగా పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని అవగాహన కలిప్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి సుధాకర్, అనిత, ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్తలు, బాలింతలు, గర్భిణులు,పాల్గొన్నారు.



కిట్లు అందజేస్తున్న దృశ్యం

ఎంఎల్ఎకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-లింగసముద్రం: మండలంలోని తిమ్మారెడ్డిపాలెం, వెంగళాపురం, యర్రారెడ్డిపాలెం మీదుగా వలేటివారిపాలెం అయ్యావారిపల్లె వరకు తారురోడ్డు నిర్మాణానికి 7కోట్ల 70 లక్షలు రూపాయలను మంజూరు చేశారు. రోడ్డు వేయాలని ప్రజలు కష్టాలు తీర్చాలని ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డికి వెంగళాపురం వైసిపి నాయకులు బక్కముంతల ఓంకారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే చాలా గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగప డుతుందని చెప్పారు. రోడ్డు అందుబాటులోకి వస్తే దీనివల్ల ఎనిమిది కిలోమీటర్లు దూరం తగ్గుతుందన్నారు.




బక్కముంతల ఓంకారం



ఓటరు జాబితా వెరిఫికేషన్

ప్రజాశక్తి-కందుకూరు: స్థానిక సంతోష నగర్‌లో బూత్ నెంబర్ 141, బూత్ నెంబర్ 142 లో జరిగిన ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమంలో జెసిఎస్ కో-ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ శుక్రవారం పాల్గొన్నారు. బూత్ స్థాయి లో ప్రతి ఇంటికీ వెళ్లి బూత్ లెవెల్ ఏజెంట్ లతో కలిసి పరిశీలించారు. అర్హులైన కొత్త ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతున్న తీరును చూసి బూత్ లెవెల్ ఏజెంట్ లకు తగిన సూచనలు చేశారు. డెత్ డీలీషన్ చేయుటకు తప్పని సరిగా డెత్ సర్టిఫికెట్ ఉండాల్సిన అవసరం లేదని ఇంటి వారు చెప్పినా సరే సరిపోతుందన్నారు. కార్యక్రమంలో 141 బూత్ లెవెల్ ఏజెంట్ ఎస్కె.నజీర్ ,142 బూత్ లెవెల్ ఏజెంట్ హమీద్ లతో కలిసి వెరిఫికేషన్ కార్యక్రమం పరిశీలించి. సూపర్ వైజర్ ఎ.కార్తీక్ పర్యవేక్షణలో బూత్ లెవెల్ ఆఫీసర్ బిఎల్ఓ సతీష్, మాల్యాద్రి ఎలక్షన్ కమిషన్ సూచించిన విధంగా ఫారంలో నమోదు చేయండి జరిగింది. వెరిఫికేషన్ కార్యక్రమాన్ని మున్సిపల్ ఇన్‌ఛార్జ్ కమిషనర్ శ్రీరాంమూర్తి సందర్శించి పలు సూచనలు చేశారు.



విరాళం అందజేస్తున్న దాతలు

దేవాలయ నిర్మాణానికి విరాళాలు

ప్రజాశక్తి-కందుకూరు: శ్రీ అంకమ్మ తల్లి దేవస్థాన పునర్నిర్మాణం కోసం భక్తులు, శాసనసభ సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి కలిసి పునర్నిర్మాణాన్ని దిగ్విజయంగా పూర్తి చేసి సెప్టెంబర్ 7వ తేదీ విగ్రహాన్ని పున: ప్రతిష్ఠ చేయు చున్నారు. అందులో భాగంగా పునర్నిర్మాణం కోసం సహకరించిన దాతలుశ్రీ ఆదిత్య శానిటరీ టైల్స్ పామూరు రోడ్- కందుకూరు వారు. శుక్రవారం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సమక్షంలో నేతి రమేష్, కొల్లి బ్రహ్మయ్య, కొల్లి మాధవ రావులు కలిసి. చెక్కు రూపన. రూ. 56,789 అందించారు. పొలం రాజు వెంకట సుబ్బా రావు. భార్య జయ లక్ష్మి. కుమారుడు సాయి అరవింద్ కష్ణ. రూ.10,116 ఇచ్చారు . కార్యక్రమంలో మాను గుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు అంకమ్మ తల్లి దేవస్థాన పునర్నిర్మాణం కోసం సహకరించిన భక్తులకు ధన్యవాదాలు కమిటీ తరపున నా తరపున తెలియజేస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో యెనిమిరెడ్డి వెంకట్ రెడ్డి, తోకల కొండయ్య, కొండూరి వసంతరావు, పబ్బి శెట్టి శివ, మాల కొండయ్య వెంకటేశ్వర్లు. పాల్గొన్నారు.

'మంత్రి అనుచరులందరూ దొంగలే'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అనుచరులు దోపిడీ దొంగలు అని టీడీపీ నాయకులు విమర్శించారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సురేంద్ర బాబు చేసిన విమర్శలను శుక్రవారం టీడీపీ కన్వీనర్ సన్నారెడ్డి సురేష్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ కమిటీ కార్యదర్శి కొణతం రఘుబాబు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ముత్యాలు శ్రీనివాసులు తదితరులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన చంద్రమోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదన్నారు. సర్వేపల్లి నియోజకవర్గాన్ని దోచుకొనే వారంతా మంత్రి కాకాణి అనుచరులేనని విమర్శించారు. ఇసుక దొంగలు ఎవరయ్యా అని ఎవర్ని అడిగినా మంత్రి అనుచరులే అని ఘంటాపథంగా చెబుతా రన్నారు. సిలికాన్, గ్రావెల్, మట్టి దొంగలంతా మంత్రి గోవర్ధన్ రెడ్డి అనుచరులేనని విమర్శించారు. అసలు కక్ష సాధింపులకు బ్రాండ్ అంబాసిడర్ మంత్రి గోవర్ధన్ రెడ్డి అని విమర్శించారు. సమావేశంలో ఉపాధ్యక్షులు పాకం వెంకయ్య, చింత సీతారా మయ్య, ఇంగిలాల చైతన్య కుమార్, విశ్వేశ్వర్, ఊటుకూరు అవినాష్, మల్లికార్జున్ నాయుడు, పైనం కోటేశ్వరరావు, నాగేంద్ర, కటారి వెంకయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అధ్వానంగా కందుకూరు రోడ్లు

ప్రజాశక్తి-కందుకూరు

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి దారుణంగా తయారైంది. కందుకూరు నియోజకవర్గంలోని పలు రోడ్లు అధ్వానంగా మారి ప్రజలకు నరకం చూపిస్తున్నాయి. రోడ్ల నిర్వహణపై వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూ కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని చుట్టుగుంట వద్ద సెల్ఫీ చాలెంజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కందుకూరు నుంచి చుట్టుగుంట మీదుగా ఉలవపాడు వెళ్లే రోడ్డు బాగా దెబ్బతిని, అడుగు కోగుంత తయారై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నాగేశ్వరరావు అన్నారు. వైసిపి ప్రభుత్వానికి, ఆ పార్టీ నేతలకు దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ రోడ్లపై లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ రాష్ట్ర నాయకులు చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, నాయకులు దివి మాధవరావు, వడ్డేళ్ల వెంకట్రావు, కవల శ్రీను, ముచ్చు శ్రీను, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ మున్నా, సవిడిబోయిన వెంకటకష్ణ, సలాం, పులి నాగరాజు ఇతర ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ర్యాగింగ్‌ను అరికట్టాలి:జడ్జి

ప్రజాశక్తి-కందుకూరు

ర్యాగింగ్ వల్ల విద్యార్థుల భవిష్యత్తు పాడైపోతుందని కందుకూరి సీనియర్ సివిల్ జడ్జి ఎన్.విజయబాబు చెప్పారు. శుక్రవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాగింగ్ చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి విజయబాబు మాట్లాడుతూ ర్యాగింగ్ వల్ల విద్యార్థుల జీవితాలు సర్వనాశనం కావడంతో పాటు భౌతికంగానూ మానసికంగానూ మన ప్రవర్తన వల్ల ఇతరులకు ఇబ్బంది కలిగిస్తుందన్నారు. ఇది చట్టా వ్యతిరేకమని తెలిపారు. విద్యార్థులు ర్యాగింగ్‌కి దూరంగా ఉండాలన్నారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎం. మల్లికార్జున రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ,న్యాయవాది సన్నెబోయి శ్రీనివాసులు పాల్గొన్నారు.



7న భ.ని.కా సంఘం ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని, సంక్షేమ బోర్డు నుండి ప్రభుత్వం తీసుకున్న నగదును వెంటనే జమ చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం నగరంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి పెండింగ్ లోవున్న క్లాయిమ్ లు ప్రభుత్వం తక్షణమే చెల్లించాలన్నారు. జిల్లాలో పనిచేస్తున్న భవననిర్మాణ కార్మికులు పనిముట్లతో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. చివరగా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చాన్‌బాషా, నగర అధ్యక్షులు ఎ.పెంచలయ్య, సహాయకార్యదర్శి పి.సూర్యనారాయణ, నగర సహాయకార్యదర్శి ఎస్కె సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

6న వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జన విజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో ప్రతి రెండు నెలలకు ఒకసారి సుగర్, బిపి పక్షవాతం పేదలకు తక్కువ ఖర్చుతో నిర్వహించే వైద్య శిబిరం 6వ తేదీ మొదటి ఆదివారం పట్టణంలోని శ్రీ షిరిడి సాయి రామ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.వి.రమణయ్య సుగర్, బిపి, నివారణకు సూచనలు అందజేస్తారన్నారు.

బిఎల్‌ఒలకు సూచనలు

ప్రజాశక్తి-దగదర్తి : ఓటర్ల సర్వేపై బిఎల్‌ఒలకు ఇన్‌ఛార్జి తహశీల్దార్ చెంచయ్య పలు సూచనలు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని చెన్నూరు, తురిమెర్ల పంచాయతీల్లో ఓటర్ నమోదు కార్యక్రమంపై పరిశీలించారు. సర్వేలో ఎటువంటి అక్రమాలు తలెత్తకుండా ఒకటికి నాలుగు సార్లు పరిశీలించామన్నారు. కార్యక్రమంలో చెన్నూరు, తురుమెర్ల బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో తనిఖీలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మర్రిపాడు పోలీస్ స్టేషన్‌లో ఆత్మకూరు నూతన సిఐ జి.వేణు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన పలు రికార్డులను తనిఖీ చేశారు. మండల ప్రజలు పోలీసులకు సహకారం అందిస్తూ సమస్యలను తెలియజేస్తే అందుబాటులో ఉండి పరిష్కరిస్తామన్నారు. స్థానిక ఎస్ఐ విశ్వనాధ రెడ్డి, సిబ్బంది విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారన్నారని వారి సేవలను కొనియాడారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-అనంతసాగరం : సోమశిలలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (పి.టి.జి-బాలుర) పేదగిరిజన విద్యార్థులకు ప్రధానాచార్యుల అభ్యర్థన మేరకు 21మంది విద్యార్థులకు యూనిఫారం కుట్టించడానికి జెడ్‌పిటిసి రాపూరు వెంకటసుబ్బారెడ్డి ఆర్థిక సహకారం అందించేందుకు అంగీకరించారు. గిరిజన విద్యార్థులు 21మందికి రూ.26,250 దాతృత్వంతో దుస్తులు కుట్టించడానికి ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

7న 'చలో విజయవాడ'

ప్రజాశక్తి-సంగం : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి షేక్ షాన్‌వాజ్ చలో విజయవాడ పోస్టర్‌ను విడుదల చేసి ఆందోళన చేపట్టారు. కరపత్రాలు పంపిణీ చేశారు. రైతుల సమస్యల కోసం ఆగస్టు 7న చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని రైతులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. రైతుసంఘం నాయకులు వెంకటేశ్వర్లు, నాగేశ్వర రావు, మున్నా, గౌస్ అహ్మద్, సిరాజ్, తదితరులున్నారు.

సచివాలయంలో ఎంపిడిఒ పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని వాసిలి గ్రామ సచివాలయంలో శుక్రవారం ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది బయోమెట్రిక్ హాజరు పరిశీలించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు రెగ్యులర్గా బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని సూచించారు. ఆయనవెంట ఇఒపిఆర్‌డి టి.ఉషారాణి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కేన్సర్ నివారణకు అవగాహన

ప్రజాశక్తి-కావలి : ఆధునిక జీవనశైలి కారణంగా కేన్సర్ వ్యాధి సంక్రమించడం అధికమైందని నెల్లూరు రెడ్‌క్రాస్ కేన్సర్ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారిణి డాక్టర్ టి.లక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం జవహర్ భారతి ప్రాంగణంలోని "ఎస్ ఆర్ శంకరన్ హాల్"లో కేన్సర్ వ్యాధిపై అవగాహనా సదస్సు నిర్వహించారు. రెడ్‌క్రాస్ కేన్సర్ ఆసుపత్రి ప్రతినిధి గంగా కన్యా కుమారి మాట్లాడుతూ ప్రతీ శుక్ర, శని వారాలలో అతి తక్కువ ఖర్చుతో కేన్సర్, ఇతర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. జె.బి.జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శామ్యూల్‌రాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెబి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, కేన్సర్ ఆసుపత్రి ప్రతినిధి పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని గండిపాలెం గురుకుల పాఠశాలను శుక్రవారం కావలి డిప్యూటీ డిఇఒ రఘురామయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో భోజన శాల వసతి గృహాలను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో ఖాళీగా ఉన్న హిందీ గెస్ట్ ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉదయగిరి : నేషనల్ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ మల్లికార్జున వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సమద్, పాఠశాల యజమానులు, సిబ్బంది పాల్గొన్నారు.

'జన్మభూమి'తో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-కోవూరు : జన్మభూమి కమిటీల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది చంద్రబాబు అని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. కోవూరులో శుక్రవారం జరిగిన 181వ రోజు గడప గడప, పొదుపు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, శివుని నరసింహారెడ్డి, నలుబోలు సుబ్బారెడ్డి, జెడ్‌పిటిసి శ్రీలత, ఎంపిపి పార్వతి, నాయకులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని ముదివర్తి గ్రామంలో గురువారం అర్ధరాత్రి ఆటో ఢీకొనడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. ముదివర్తి గ్రామంలోని బీసీ కాలనీకి చెందిన రమణయ్యకు ఆటో ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతనిని చికిత్స నిమిత్తం తిరుపతిలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స చేయిస్తున్నారని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించేలా చూడాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : తీసుకొన్న రుణాలు సకాలంలో చెల్లించేలా సిసిలు, విఒఎలు ప్రత్యేక దృష్టి సారించాలని ఎపిఎం ఖాజా రహమతుల్లా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో సిసిలు, విఒఎలు కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతినెలా సమావేశాలు నిర్వహించి రుణాలు రికవరీపై చర్చించాలన్నారు. రుణాలు పొందిన సభ్యులు సకాలంలో చెల్లించి మరో సభ్యుడికి అవకాశం కల్పించాలని కోరారు.

పార్కు ఏర్పాటుకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : పార్కు ఏర్పాటుకు మొక్కలను నాటిన సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి. శుక్రవారం శకునాలపల్లి గ్రామ సచివాలయం ప్రాంగణంలో సర్పంచ్ మొక్కలు నాటి పనులు ప్రారంభించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కరీముల్లా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహాధర్నా జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-అనంతసాగరం

తిరుపతిలో 7న తేదీన ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాకు విద్యుత్ కార్మికులు పాల్గొనాలని ఎపి విద్యుత్ స్ట్రగుల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మహేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తమ పాదయాత్రలో విద్యుత్ కార్మికుల సమస్యలపై చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రతి నాలుగు సంవత్సరాలకి ఒకసారి విద్యుత్ రంగంలో పిఆర్‌సి ఇవ్వాల్సి ఉండగా, దానిని ప్రభుత్వం తుంగలో తొక్కి దాదాపు పదవేరు నెలలుగా కాంట్రాక్ట్ కార్మికులను ఎదురు




వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న కార్మికులు

పాడుల చేయకుండా చేస్తున్నారన్నారు. ప్రధాన డిమాండ్‌లతో తిరుపతిలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్మికులు బట్టెడ్డి రాం బాబు, సయ్యద్ బషీర్, ప్రసాద్‌రెడ్డి, మహేష్ రెడ్డి కొండారెడ్డి, ఆషిక్, వసీం, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కావలి డిఇ ఆఫీస్ వద్ద ఉన్న సిఐటియు భవనంలో అందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ డివిజన్ కార్యదర్శి పి.అంకయ్య మాట్లాడుతూ కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 7వ తేదీన చలో తిరుపతి ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి కార్యాలయం వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమంలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు పి.నారాయణ, యూనియన్ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నేడు చంద్రబాబు రాక..



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : టిడిపి అధినేత, చంద్రబాబు నాయుడు నేడు జిల్లాకు రానున్నారు. అందుకు సంబంధించి టిడిపి నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. నేటి మధ్యాహ్నం 4.30 నుంచి6.30 గంటలకు స్థానిక కస్తూరిదేవి గార్డెన్‌లో సాగునీటి రంగానికి చెందిన ప్రముఖులతో భేటీ కానున్నారు. చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా చిత్తూరు జిల్లా నుంచి నాయుడుపేట, గూడూరు మీదుగా నెల్లూరు చేరుకుంటారు. స్థానిక కస్తూరిదేవి గార్డెన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గానికి పది మంది, ఆయా నియోజకవర్గాల్లో సాగునీటి అంశాలపై అవగాహన ఉన్న వ్యక్తులను సమావేశానికి ఆహ్వానిస్తున్నారు. రాత్రి వరకు ఇక్కడే సమావేశం నిర్వహిస్తారు. రాత్రి గార్డెన్‌లోనే బస్సులో బస చేస్తారు. ఉదయం వివిధ నియోజకవర్గాల నేతలతో మాట్లాడిన తరువాత ఉదయం 10.30 గంటలకు బయలుదేరి ప్రకాశం జిల్లాకు వెళ్లనున్నారు. చంద్రబాబునాయుడు పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల ప్రదర్శన

ప్రజాశక్తి-ఉదయగిరి

నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో 6, 7, 8 తేదీల్లో ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నజీర్ అహ్మద్ సౌజన్యంతో జిల్లా ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో తొలిసారిగా 350 మంది భారత స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రతో కూడిన చిత్రాల ప్రదర్శన జరుగుతుందని ఉదయగిరి మండల ఆవాజ్ కమిటీ అధ్యక్షులు షేక్ నాయబ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం 7 గంటల వరకు ఉచితంగా జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చంద్రబాబు 'ఇండియా' కూటమిలో చేరాలి

- సిపిఐ జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు ఇండియా కూటమిలో చేరాలని, ముఖ్యంగా బిజెపి అవలంభిస్తున్న పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్‌లో జరిగే సిపిఐ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, కార్యవర్గ సభ్యులు అరిగెల నాగేంద్ర సాయి, సహాయ కార్యదర్శి మాల కొండయ్య, ఆత్మకూరు నియోజకవర్గ కార్యదర్శి వేముల మధు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పశుసంవర్థక శాఖ సమీక్ష

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ప్రాంతీయ పశు వైద్యశాలలో శుక్రవారం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నాగమణి ఆధ్వర్యంలో ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరు మండలాల పశుసంవర్థక శాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ బి.మురళీకృష్ణ, నెల్లూరు ఎడి డాక్టర్ బిబి సురేష్, మండలాల డాక్టర్లు పారా సిబ్బంది, ఎహెచ్‌ఎలు, తదితరులున్నారు.

పాడి రైతులకు ప్రోత్సాహం

ప్రజాశక్తి-కొడవలూరు : పాడి రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రోత్సాహం అందిస్తుందని ఎపి ఎల్‌డిడిఎ, డిఎసిఎంఎస్ చైర్మన్‌లు గొల్లపల్లి విజయకుమార్, వీరి చలపతిరావులు స్పష్టం చేశారు. మండలంలోని యల్లాయపాలెంలో శుక్రవారం లేగ దూడల ప్రదర్శన ఏర్పాటు చేశారు. జెడి బి.మహేశ్వరుడు, డిడిలు ప్రజాన్నాంజనేయులు, తిరుమలేష్, హర్షవర్ధన్ రెడ్డి, ఎడిలు టి.సోమయ్య, రమేష్ నాయక్, పశు వైద్య అధికారి జ్యోతి, సురేష్ బాబు, విజయ డైరీ డిఎల్‌డిఎ డైరెక్టర్‌లు ఇసనాక సునీల్ రెడ్డి, మందపల్లి మల్లికార్జున, ఎంపిటిసి రమణారెడ్డి, ఎఎంసి డైరెక్టర్ జెడ్డా అమరావతి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-వరికుంటపాడు



మండలంలోని నార్త్ కొండాయపాలెం, ధర్మవరంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కాలే వెంకటేశ్వర్లు, చిందే ప్రతాప్ కుటుంబాలను శుక్రవారం మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు పరామర్శించి కుటుంబానికి సానుభూతిని వ్యక్తపరిచారు. అనంతరం ఒక్కో కుటుంబానికి రూ.50వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కాలే వెంకటేశ్వర్లు భార్య అనూష, చిందే ప్రతాప్ భార్య మానశ్రీ కు చెర్రీ రూ.50వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా బొల్లినేని రామారావు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. నెల్లూరు వస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తానని పిల్లల చదువుల కోసం పార్టీతో పాటు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్‌టిఆర్ ట్రస్ట్ ద్వారా పిల్లలకు విద్యను అందించే విధంగా కృషి చేస్తానని బాధితులకు హామీనిచ్చారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో సిఎం రిలీఫ్ ఫండ్‌ను పూర్తిగా అటకెక్కించారని ఆయన ఎద్దేవా చేశారు. గత టిడిపి ప్రభుత్వంలో ఈ మండలంలో ముగ్గురికి పిడుగుపాటుతో ప్రమాద వసాతు మరణించిన వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తానన్నారు. ఈ ఆర్థికసాయంలో బొల్లినేని రామారావు రూ.40 వేలు, పార్టీ మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్, రూ.20 వేలు, సంధిరెడ్డి మాలకొండ రాయుడు ట్రస్ట్ ద్వారా రూ.20 వేలు మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి రూ.20వేలను కలిపి మొత్తం లక్ష రూపాయలను రెండు కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్, మండల తెలుగు యువత ముజ్జె లక్ష్మీనారాయణ, తెల్లగొర్రెల వెంకటయ్య, కొనిగిపోగు వెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

'గడపగడప'లో మేకపాటికి విశేష స్పందన

ప్రజాశక్తి-జలదంకి



మండలంలోని చామదల గ్రామంలో శుక్రవారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ఎండను సహితం లెక్కచేయకుండా ప్రజల నుంచి వచ్చే స్పందన హుషారుతో గడపగడపకు తిరిగారు. ఈ కార్యక్రమానికి కావలి మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు మండల ఉపాధ్యక్షులు పాలవల్లి మాలకొండ రెడ్డి, చామదల సచివాలయ కన్వీనర్ వంటేరు చిన్న లక్ష్మీ నర్సారెడ్డి, సర్పంచ్ పలుకూరి సీతారామమ్మ, పసుపులేటి ప్రసాదు, కోటిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మేకపాటి అభినయ్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు రవీంద్రారెడ్డి, జెడ్‌పిటిసి శివ లీలమ్మ, మండల కన్వీనర్ చేవూరు జనార్ధన్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, పంచాయతీ కార్యదర్శి బుజ్జమ్మ, ఎంపిడిఒ శ్రీధర్ బాబు, తహశీల్దారు పద్మావతి, ఎపిఎం శ్రీధర్ రావు, వ్యవసాయ అధికారిని శైలజ, తదితరులున్నారు.

'ఆరోగ్యమే మహాభాగ్యం' : జెవివి

ప్రజాశక్తి-కావలి : ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్యవంతంగా జీవించే ప్రతిఒక్కరూ ఆహార నియమాలు పాటించాలని జెవివి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక జెవివి జిల్లా నాయకులు పాపిశెట్టి. జానకిరామ్ ఆధ్వర్యంలో పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్ అధ్యక్షతన శుక్రవారం వెంకటఅభ్యాసస్కూల్ (వి.ఎ.ఎస్)లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కావలిపట్టణ ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ శ్రీధర్ మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొండప నాయుడు, ఉపాధ్యాయులు సురేష్, కావలి పట్టణ జెవివి ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు కందికట్టు.నారాయణ, కార్యవర్గ సభ్యులు కె.హరిశ్చంద్రారెడ్డి, సీనియర్ సభ్యులు కల్లయ్య, కె.జాన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న డిపో మేనేజర్ శ్రీనివాసులు

కార్గో సేవల కేంద్రం-2 ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ ఉత్తర శివార్లలోని జెండా చెట్టు సెంటర్ వద్ద శుక్రవారం నూతన ఆర్‌టిసి 2వ ఆధీకృత కార్గోబుకింగ్ కేంద్రాన్ని కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణానికి ఉత్తర వైపు నివసించే వ్యాపారులు, వినియోగదారుల సౌకర్యార్థం నూతన అధీకృత బుకింగ్, ఏజెంట్‌ను నియమించామన్నారు. కార్గో సేవలు అందరికీ అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. నిరుద్యోగ యువత ఆసక్తి చూపితే వారివారి గ్రామాలలోనే కార్గో ఏజెంట్‌గా పనిచేసే అవకాశం కల్పిస్తామన్నారు. కార్గో సేవలు విస్తృతం చేస్తామని, ఇప్పటికే రైతుభరోసాకేంద్రాలకు విత్తనాలు, ఎరువులు, పాఠశాలలకు పుస్తకాలు, యూనిఫారం ఆర్‌టిసి కార్గో ద్వారా రవాణా చేసే అవకాశం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారని పేర్కొన్నారు. నూతన కార్గో కేంద్రం నిర్వాహకులు మహ్మద్ కరీముల్లా మాట్లాడుతూ తమ కేంద్రం నుండి టూపే విధానంలో బుకింగ్ చేసుకోవచ్చని, తద్వారా పార్శిల్ చేరిన తరువాత రుసుము చెల్లించవచ్చన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అరుణోదయ క్లాత్ మార్కెట్ అధ్యక్షులు చన్నా వెంకట సత్యం మాట్లాడుతూ నూతన కార్గో ఏజెంట్ తమ వస్త్ర వ్యాపారులకు అందుబాటులో ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్‌టిసి డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్, స్థానిక వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.

పుంగనూరులో ప్రజాస్వామ్యం అపహాస్యమైంది..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పుంగనూరు టిడిపి కార్యకర్తలపై వైసీపీ అల్లరి మూకల దాడి పైశాచిక చర్య, వైసీపీ నియంతృత్వ వైఖరికి ఇది పరాకాష్టని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అన్నారు. ప్రతిపక్ష నేతల పర్యటన అంటే వైసీపీ ప్రభుత్వ గుండెల్లో గుబులు పుడుతోందని, . ఎక్కడ పర్యటన జరిగినా అడ్డుకోవాలని తాడేపల్లి నుంచి ఆదేశాలు అందుతున్నాయన్నారు. స్వాగతం పలికే స్వేచ్ఛ కూడా పుంగనూరు లో లేదా.. అన్నారు. దాడికి తెగబడిన వైసీపీ మూకలను వెంటనే అరెస్ట్ చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాని డిమాండ్ చేశారు.



పోషకాహారం అందజేత

ప్రజాశక్తి-కావలి : తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం కచ్చేరిమిట్ట 20వ వార్డులో అంగన్‌వాడీ స్కూల్‌లో గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిడిపిఒ కె.సౌజన్య, సూపర్‌వైజర్ సుహాసిని, పట్టణ నాయకులు తిరువీధి ప్రసాద్, వార్డు ఇన్‌ఛార్జి విన్సెంట్, వార్డు నాయకులు దిలీప్, కన్వీనర్ గిరి, ప్రసాద్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. నాయకులు తిరువీధి ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో విన్సెంట్, దిలీప్ తదితరులు మాట్లాడారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని రావూరు పంచాయతీ పరిధిలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలలోని గర్భిణులు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ కార్యక్రమం ద్వారా టిహెచ్‌ఆర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రావూరు సర్పంచ్ ఉడతా వెంకట శేషయ్య పాల్గొన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శుభరత్నమ్మ, టీచర్స్ సునీల, విక్టోరియా, సీనమ్మ, హెచ్ఎం శ్రీలత, ఎస్ఎంసి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని ఎఎస్‌పేట పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ మంజులమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మంజులమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.కస్తూరి పాల్గొన్నారు. ఎఎన్ఎం సత్తాజ్, అంగన్‌వాడీ కార్యకర్తలు రాధా, రూతమ్మ, జరింతాజ్ బేగం, పుష్ప కళ, ప్రసన్న, పద్మావతి, నవనీత, హెల్పర్స్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండల పరిధిలోని వాసిలి గ్రామంలో వాసిలి సెక్టార్‌లో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నారాయణమ్మ హాజరయ్యారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నరసమ్మ, వెంకటలక్ష్మి, సరస్వతి, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : పుట్టిన బిడ్డకు తల్లిపాలు చాలా ఆరోగ్యమని బోగోలు పంచాయతీ సర్పంచ్ పి.అనిత అన్నారు. అంతర్జాతీయ తల్లిపాల వార్షికోత్సవాల సందర్భంగా బోగోలు మండలం కప్పరాల తిప్ప గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని అందజేశారు. కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సౌజన్య పాల్గొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.కోటేశ్వరమ్మ, ఎంఎస్ కె.ప్రత్యూష, ఎఎన్ఎం మంగమ్మ, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు, పాల్గొన్నారు.

'సంజీవని ఆరోగ్యరథం' సేవలు

ప్రజాశక్తి-కలిగిరి : కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంజీవరని ఆరోగ్యరథం సేవలు నియోజకవర్గం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కమ్మవారి పాలెం రామాలయం వద్దకు వచ్చి అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీతో కూడిన వైద్య సేవలందించారు. గన్నమనేని శ్రీనివాసులు, దబ్బగుంట మాలకొండయ్య (బుజ్జయ్య), మన్నెం రమణయ్య, గన్నమానేనీ వెంకయ్య, గాలి రాజేష్, గాలి మోహన్రావు గొల్లపూడి ప్రసాద్, కరణం ప్రసాద్, మేదరమెట్ల రామారావు, గాలి రవితేజ, మేదరమెట్ల రవి, అల్లూరి వెంకటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రానైట్ షాప్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి



ప్రారంభిస్తున్న సుబ్బారెడ్డి

టిడిపి నాయకులు ఆలపాక రవి అన్న కుమారుడు ఆలపాక అరవింద్ కుమార్ గ్రానైట్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం కావలి పట్టణంలోని జి.డి.డి. కాంప్లెక్స్‌లో జరిగిన సందర్భంగా కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ ఎవికె. పాలి గ్రానైట్ షీట్స్ అండ్ హోమ్ ఇంటీరియర్స్ స్టోర్స్ దినదినాభివృద్ధి చెందాలని, కావలిలో ప్రత్యేక గుర్తింపు పొందిన స్టోర్స్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. టిడిపి రూరల్ మండల మాజీ అధ్యక్షులు కోసూరు వెంకటేశ్వర్లు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, ఎంపిటిసి జంపాని శ్రీనివాసులు, ముఖ్య నాయకులు ఉప్పాల మాలకొండయ్య, ఆలపాక శ్రీనివాసులు, బూసి రవియాదవ్, దద్దాల ప్రభాకర్, పులి రమేష్ యాదవ్, ఉప్పాల దినేష్, సూరే బ్రహ్మానంద రెడ్డి, సురేష్, వెంకటేశ్వర్లు, ఉప్పాల శ్రీనివాసులు, మోర్ల తిరుపతి, కొమర ప్రసాద్, శివ, తిరుమల, సురేం ద్ర పాల్గొన్నారు.

రాళ్ల దాడులకు టిడిపి భయపడదు..



ప్రజాశక్తి - కావలి : పుంగనూరులో చంద్రబాబు, టిడిపి కార్యకర్తలపై వైసిపి నాయకుల రాళ్లదాడికి తగిన మూల్యం చెల్లించక తప్పదని కావ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని తెలిపారు. ప్రభుత్వ తీరును ప్రజల్లో ఎండ కొడుతున్న టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుపై పుంగ నూరులో వైసిపి నాయకులు రాళ్ల దాడికి దిగటం రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిం దని చెప్పటానికి, ఆటవిక రాజ్యం నడుస్తుందనడానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.

వైసిపిది రాక్షస పాలన

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న చెంచలబాబుయాదవ్

రాక్షస పాలనకు నిదర్శనంగా వైసిపి ప్రభుత్వం కనిపిస్తుందని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, జెడ్‌పి మాజీ చైర్మన్ పి.చెంచల బాబు యాదవ్ విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పుంగనూరులో టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల సందర్శన కోసం పుంగనూరు నియోజకవర్గంలో పర్యటిస్తున్న సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి చెందిన రౌడీ మూకలు రాళ్లు రువ్వి కార్లు ధ్వంసం చేశారన్నారు. రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలనకు నిదర్శనం వైసిపి కార్యకర్తలు బజారు రౌడీలాగా ప్రవర్తిస్తున్న పోలీసులు ప్రేక్ష పాత్ర వహించడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ప్రజలు అన్ని గమనిస్తున్నారని వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గర ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు పర్యటనలో జరిగిన ఈ సంఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఎన్ని అరాచకాలు చేసిన రాబోవు ఎన్నికల్లో టిడిపి విజయాన్ని ఎవరూ ఆపలేరని, రాబోయేది టిడిపి ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కదిరినాయుడు పల్లిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చెంచురెడ్డి అనే వ్యక్తికి చెందిన ఇల్లు అగ్నికి ఆహుతి అయింది. దాంతో ఇంట్లోనే వస్తువులు కాలి బూడిదయ్యాయి. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. ఈ ప్రమాదంలో సుమారు లక్ష రూపాయలు వరకు నష్టం జరిగినట్లు బాధితులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

ప్రకటన

నా/మా క్లయింట్ అతిమల్ల శ్రీనివాసులు, తండ్రి శంకరయ్య, 11వ విధి, లేక్‌వ్యూ కాలని, నెల్లూరు ఆ॥ప॥ వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని నా క్లయింట్ క్రయదస్తావేజు ద్వారా 16-08-2007న దస్తావేజు నం.14921/2007 గా పొందినారు. అయితే సదరు ఆస్తి నెల్లూరు జిల్లా, నెల్లూరు యస్.ఆర్.ఒ, నెల్లూరు మున్సిపాలిటి, బిట్-1, సర్వేనెంబర్: 2006, 2007 లో లేఅవుట్ చేయబడిన ప్లాను దాఖలా ప్లాట్ నం.134-ఎరు లేక్‌వ్యూ కాలనీ, వార్డు నం.25-1, డోర్ నం.1056 సంబంధిత 132 చ॥గ॥ స్థలము అందలి భవనము యొక్క హద్దులు
తూర్పు: విశ్వనాధం, దక్షిణం: సుబ్బారెడ్డి, పడమర: లే అవుట్ రోడ్డు, ఉత్తరం: దొరస్వామి అయితే ఈ సదరు ఆస్తియొక్క ఖాతా నంబరు, స్వభావం, గత యాజమాన్యం తాలూకా ఏవిధమైన అభ్యంతరం ఉన్న తెలియపరచగలరు. అయితే ఈ పైన తెలిపిన ఆస్తిని నా క్లయింట్ సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ నెల్లూరు బ్రాంచి నందు లోను (రుణం) పొందుచున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఏడు (7) దినములలోపుగా ఈ నా/మా సంతకందారుని అడ్రస్‌కి లిఖిత పూర్వకంగా తెలియజేయగలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత ఏ విధమైన క్లెయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా ఋణదాతను గాని ఏ విధమైన స్థిరపరచజాలవని యావన్మందికి తెలియజేస్తున్నాను.

కె.దేవి ప్రియాంక,
న్యాయవాది,
డోర్.నెం.19-140, ముక్కపాటి టవర్స్ ప్రక్కన,
ప్రసాదంపాడు, విజయవాడ-521108,
ఫోన్:79816 74873

ప్రకటన

నా/మా క్లయింట్ కరకంబాక వెంకటేశ్వర్లు, తండ్రి: క్రిష్ణయ్య (లేట్), ఇసకపాలెం, మజారాపల్లిపాలెం గ్రా॥, బుచ్చిరెడ్డి పాలెం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా, ఆ॥ప॥ వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా/మా క్లయింట్ శెటిల్‌మెంట్ దస్తావేజు ద్వారా 29-4-2022న దస్తావేజు నం.1868/2022 గా పొందినారు. అయితే సదరు ఆస్తి, మా క్లయింట్ తండ్రిగారైన క్రిష్ణయ్య గారు 4544/2011 నంబరు దస్తావేజు ద్వారా పొందినారు. ఆస్తి యొక్క వివరాలు: యస్.పి.ఎస్.ఎన్.ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు ఆర్.ఒ., బుచ్చిరెడ్డిపాలెం యస్.ఆర్.ఒ అండ్ మండలం, ఇసుకపాలెం గ్రామ పంచాయితీ, ప్రస్తుత బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ సర్వే నం.9/2, 1వ వార్డు, డోర్ నం.1-162 ఇల్లు, స్థలము: హద్దులు
తూర్పు: ప్రాథమిక పాఠశాల, దక్షిణం: ఆలపాక నరసయ్య, పడమర: కె.కామేశ్వరమ్మ విక్రయించిన ఇల్లు, ఉత్తరం: బొంబాయి రోడ్డు, అయితే సదరు 96 చ॥గ॥ ఆస్తి, భవనము యొక్క స్వభావం, యాజమాన్యం బదలీలు పొజిషన్ నిమిత్తం ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరం ఉన్నయెడల క్రింద తెలిపిన విధంగా తెలియజేయగలరు. అయితే ఈ పైన తెలిపిన ఆస్తిని నా క్లయింట్ సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ నెల్లూరు బ్రాంచి నందు లోను (రుణం) పొందుచున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఏడు (7) దినములలోపుగా ఈ నా/మా సంతకందారుని అడ్రస్‌కి లిఖిత పూర్వకంగా తెలియజేయగలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత ఏ విధమైన క్లెయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా ఋణదాతను గాని ఏ విధమైన స్థిరపరచజాలవని యావన్మందికి తెలియజేస్తున్నాను.

కె.దేవి ప్రియాంక,
న్యాయవాది,
డోర్.నెం.19-140, ముక్కపాటి టవర్స్ ప్రక్కన,
ప్రసాదంపాడు, విజయవాడ-521108,
ఫోన్:79816 74873

బహిరంగ నోటీసు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, కొండముడుసుపాలెం గ్రామ కాపురస్థుడైన **పొదపాటి చినకొండయ్య** గారి కుమారుడు **మాధవరావు** గారు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఇచ్చుచున్న బహిరంగ నోటీసు:-

నా క్లయింటు వద్ద నుండి **తే22-08-2019 దిన రూ.66,00,000/-లను** పలుకూరు గ్రామ కాపురస్థుడైన **సమిడిబోయిన వెంకట సుబ్బయ్య** గారి కుమారుడు **రమణయ్య** గారు తన యొక్క కుటుంబ అవసరంలకు అప్పుగా తీసుకొని **రూ.26,00,000/-లకు** ఒక ప్రాంసరీనోటు, **రూ.20,00,000/-లకు** ఒక ప్రాంసరీనోటు, మరియు **రూ.20,00,000/-లకు** మరియొక ప్రాంసరీనోటును వడ్డీ **రూ.100/-** ఒక్కింటికి **రూ.2/- ల** చొప్పున వ్రాయించి ఇవ్వడమైనది. సదరు బాకీ విషయమై నా క్లయింటు **పొదపాటి మాధవరావు** గారు సదరు **రమణయ్య** గారిని ఎన్ని పర్యాయములు అడిగినప్పటికీ చెల్లించక కాలయాపన చేయడమైనది. సదరు మూడు ప్రాంసరీ నోట్లు బాకీని వడ్డీతో సహా రాబట్టుకొను విషయమై నా క్లయింటు సదరు **సమిడిబోయిన రమణయ్య** గారి పైన కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో **O.S.No.34/2022, 36/2022 మరియు 37/2022** గా దాఖలు చేయగా శ్రీయుత కోర్టు నందు పెండింగులో ఉన్నవి. సదరు **సమిడిబోయిన రమణయ్య** గారు నా క్లయింటు బాకీని ఎగవేయవలెననే దుష్టతలంపుతో ఈ క్రింది నోటీసు షెడ్యూలు దాఖలా ఆస్థిని రెండు పార్టులుగా కందుకూరు పట్టణ వాస్తవ్యులైన **గుండవరపు కోటయ్య** గారి కుమారుడు **నరసింహారావు** గారికి **తే21-11-2022** దిన రిజిష్టరు విక్రయ దస్తావేజు **నెం.8433/2022** మరియు **8434/2022** గా ఎటువంటి విక్రయ ప్రతిఫలం పొందకుండా విక్రయ దస్తావేజులు వ్రాయించి ఇవ్వడమైనది. సదరు విషయమై నా క్లయింటు కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టునందు **సమిడిబోయిన రమణయ్య** గారిని దివాళాకోరుగా ప్రకటించి, పై చెప్పబడిన రెండు విక్రయ దస్తావేజులను రద్దు పరిచి, షెడ్యూలు దాఖలా ఆస్థిని అఫిషియల్ రిసీవరు ఒంగోలు వారి ద్వారా వేలం వేయించి తద్వారా రాబడిన మొత్తం ద్వారా నా క్లయింటు బాకీని వడ్డీతో సహా రాబట్టుకొను నిమిత్తం **I.P.No.3/2023** గా దాఖలు చేయగా, శ్రీయుత కోర్టు నందు పెండింగులో ఉన్నది. సదరు **I.P.No.3/2023** పెండింగులో ఉండగానే సదరు పిటీషన్‌లోని రెండవ రెస్పాండెంటు గారైన **గుండవరపు నరసింహారావు** గారు ఈ క్రింది నోటీసు షెడ్యూలు దాఖలా ఆస్థినందు ఉత్తరపువైపు సగభాగం అనగా **18** గదులు లేదా **144** చదరపు గజముల స్థలంను కందుకూరు పట్టణ వాస్తవ్యులైన **గొర్రె సుబ్బారావు** గారి కుమారుడు **నారాయణ** గారికి విక్రయించినట్లుగా తెలియవచ్చినది. అంతే కాకుండా మిగిలిన దక్షణపు వైపు స్థలంను నూతనంగా నిర్మించుచున్న ఇంటితో సహా సదరు **నరసింహారావు** గారు విక్రయించుటకు ప్రయత్నించుచున్నట్లుగా నా క్లయింటునకు తెలియవచ్చినది. సదరు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థి విషయమై ఎటువంటి క్రయ విక్రయములు గానీ లేదా పరాధీనములు గానీ జరిగివున్నప్పటికీ లేదా జరుపుటకు ప్రయత్నించునప్పటికీ అటువంటి లావాదేవీలు ఏమియునూ కూడా చట్టరీత్యా నాక్లయింటును బాద్యుడును చేయజాలవు.

కావున యావన్మంది ప్రజానీకంనకు ఈ బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయునది యేమనగా ఈ క్రింది నోటీసు షెడ్యూలు దాఖలా ఆస్థికి సంబంధించి శ్రీయుత కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు **I.P.No.3/2023** కేసు పెండింగులో ఉన్నందున, సదరు నోటీసు షెడ్యూలు దాఖలా ఆస్థికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరిగినప్పటికీ, లేదా జరుపుటకు ప్రయత్నించునప్పటికీ అటువంటి లావాదేవీలు చట్టరీత్యా చెల్లనేరవని ఈ బహిరంగ నోటీసు ద్వారా యావన్మంది ప్రజానీకంనకు తెలియజేయడమైనది.

నోటీసు షెడ్యూలు

ప్రకాశం జిల్లా (శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా)-కందుకూరు సబ్ రిజిస్ట్రేషన్-కందుకూరు పట్టణము మరియు మున్సిపాలిటీ-సర్వే నెం.274/2C-22 వ వార్డు-2వ బ్లాకు-డోరు **నెం.22-2-21** నకు సమీపంన గల ప్లాటునెం.**74**-విస్తీర్ణము **36** గదులు లేక **288** చదరపు గజములు ఇంటి స్థలంనకు హద్దులు:- తూర్పు: డబ్బుగొట్టు మల్లికార్జునరావు స్థలం,ఈదిశకొలత 46 1/4అడుగులు, దక్షిణం: పుప్పాల బాలసుబ్రమణ్యం గారి ప్రహరీగోడ, ఈదిశకొలత 56 అడుగుల 1 ఇంచ, పడమర: 16 అడుగుల వెడల్పుగల బజారు, ఈదిశ కొలత 46 1/4 అడుగులు, ఉత్తరం: శెట్టి కొండయ్య స్థలం, ఈదిశకొలత 56 అడుగుల 1 ఇంచ.

కందుకూరు
తేది: 04-08-2023

యం. మల్లికార్జున రావు, బి.కాం., బి.ఎల్.,
న్యాయవాది, కందుకూరు.